క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మండలంలోని కొర్రతండా గ్రామపంచాయతీ గుడిలచ్యతండాకు చెందిన పలువురు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, రేపాని ఇద్దయ్య, రవీందర్‌రెడ్డి, చందు, ఉమేందర్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



నూతన కమిటీలతో కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడు : మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నడికూడ, బొల్లారం గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడపగడపకు పాదయాత్ర నిర్వహించి ఆయా గ్రామాల నూతన కమిటీలను నియమించారు. బొల్లారం గ్రామ అధ్యక్షుడిగా వెలుగుపల్లి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా తరి వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా దాసరి కాశీనాథ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, నాయకులు నూదిని జగదీశ్వర్‌రెడ్డి, చిననత్తయ్య యాదవ్, నర్సింహరావు, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

నిత్య అన్నదాన సత్రం కమిటీ ఎన్నిక



ఏలే యాదయ్య



రావిరాల వీరయ్య

దేవరకొండ: అఖిల భారత పద్మశాలీల భద్రాచలం నిత్యఅన్నదాన సత్రం కార్యనిర్వాహణ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు ఎన్నికయ్యారు. శుక్రవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఏలే యాదయ్య, ఉపాధ్యక్షుడిగా రావిరాల వీరయ్యను ఎన్నుకున్నారు. వారి ఎన్నిక పట్ల దేవరకొండ పద్మశాలి సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పేదలను ఆదుకునేందుకు కృషి



వింజం రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ : పేదలను ఆదుకునేందుకు తన వంతుగా కృషిచేస్తానని ఆగ్రో డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు ఏర్పాటు చేసిన అల్పాహార పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం రోగులకు మూడు రోజులకు అవసరమైన అల్పాహారం కోసం రూ.6వేలు లయన్స్‌క్లబ్‌కు అందజేశారు. అనంతరం లయన్స్‌క్లబ్ సభ్యులు రాజేంద్రప్రసాద్‌ను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డైమండ్ శ్రీనివాస్, గీత, మురారి, భాగ్యలక్ష్మి, నాయుడు, శత్రయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలని నల్లజెండాతో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న రేపాల శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని హట్యాతండాకు రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కావడంలేదని, వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ తండావాసులతో కలిసి నల్లజెండాతో నిరసన వ్యక్తం చేశారు. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న తండావాసుల సమస్యలను తెలుసుకున్న ఆయన శనివారం వంద క్యాన్ల మినరల్ వాటర్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో మంచినీటి సమస్య లేకుండా ఉందన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలను తీసుకోవాలని కోరారు. ఆయన వెంట జానునాయక్, తండావాసులు ఉన్నారు.

సమయపాలన పాటించని సిబ్బంది

- ఇబ్బందులు పడుతున్న పాడిరైతులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



కొండమల్లేపల్లిలో మధ్యాహ్నం సమయంలో తాళం వేసి ఉన్న పశువైద్య కేంద్రం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో వైద్యం కోసం వచ్చిన ఆయా గ్రామాల పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువైద్యశాలకు ఆలస్యంగా రావడం.. ముందుగానే వెళ్లిపోవడం.. ఇక్కడి పశువైద్యులకు, సిబ్బందికి పరిపాటిగా మారింది. పశువైద్యశాలను ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, మరలా మధ్యాహ్నం 1.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉండాల్సి ఉంది. అయితే ఇక్కడ పని చేసే పశువైద్యాధికారులు, సిబ్బంది మాత్రం పూర్తి సమయం వైద్యశాలలో ఉండకుండా 3గంటలకే తాళం వేసి వెళ్తున్నారని, వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పశువుల ఆస్పత్రికి వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగాల బారిన పడిన గేదెలకు, మేకలకు, గొర్రెలకు, దూడలకు సరైన వైద్యం అందడం లేదని రైతులు, పశుపోషకులు వాపోతున్నారు. ఇటీవల ఓ రైతు తన లేగదూడకు సోకిన వ్యాధిని ఈ పశువుల ఆస్పత్రిలోనే చూపించాడు. అయితే మూడు రోజులుగా మధ్యాహ్న తర్వాత వచ్చినప్పుడు అందుబాటులో వైద్యుడు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, పశువైద్యుడికి, సిబ్బందికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆ రైతు వాపోయాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండి పశువులకు వైద్యసేవలందించాలని ఆయా గ్రామాల పాడిరైతులు కోరుతున్నారు.

ముందుగానే తాళం వేసి వెళ్తున్నారు



మాది సీసీ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పూల్‌సింగ్‌తండా. మా ఆవుదూడకు వైద్యంచేయించడానికి మండల కేంద్రంలోని పశువుల ఆస్పత్రికి మూడు రోజుల నుంచి మధ్యాహ్నం సమయంలో వచ్చినప్పుడల్లా నిర్ణీత సమయానికంటే ముందే తాళాలు వేసుకొని వెళ్తున్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా వైద్యుడు, సిబ్బంది పట్టించుకోవడం లేదు. సమయపాలన లేకుండా వ్యవహరిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

– పిల్లి రామస్వామి, పాడిరైతు, పూల్‌సింగ్‌తండా

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి



వేములపల్లిలో మాట్లాడుతున్న బీఎల్‌ఆర్

వేములపల్లి : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్‌ఆర్) అన్నారు. శనివారం మండలంలోని బుగ్గబావిగూడెం, వేములపల్లి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకుగాను ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కుంభకోణాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే పేద వారి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రైతులకు రూ.2లక్షల పంట రుణమాఫీని చేస్తామన్నారు. మిర్యాలగూడలో పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, రేగటి రవీందర్‌రెడ్డి, గంజి శ్రీనివాస్, పుట్టల శ్రీనివాస్, ఖునిరెడ్డి వెంకటరెడ్డి, కోటేష్, రామ్మూర్తి, మధు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ

చింతపల్లి : మండల పరిధిలోని కిష్టరాయునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం స్థానిక దళిత సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యేర్పుల ఎల్లయ్య, మేతరి అరుణ్‌కుమార్, బాబు, పెద్దయ్య, భాను, రాజు, భాస్కర్, రాములు, లక్ష్మయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్, పక్కన గుత్తా అమిత్‌రెడ్డి తదితరులు

- ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడు : తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం మండలంలోని కొప్పోలు గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లేని ఎన్నో పథకాలు అమలు చేస్తుండటంతో దేశమంతా తెలంగాణ వైపు నేడు చూస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు నిలదీయాలని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఉనికిని కోల్పోయిందని, నోట్ల కట్టలతో దొరికిపోయిన రేవంత్‌రెడ్డి ఆ పార్టీని కాపాడలేరన్నారు. గత పాలకులకు అభివృద్ధి ఆలోచన లేదని, ఎన్నికలప్పుడే కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు గుర్తుకువస్తారని అన్నారు. వారానికి ఒక రోజు మండలంలో అందుబాటులో ఉంటానని, వచ్చే ఐదేళ్లలో మట్టి రోడ్లు లేకుండా చేస్తానని అన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు లాంటి పథకాలతో వ్యవసాయం దండుగ నుంచి వ్యవసాయం పండుగలా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి బస చేసిన ఎమ్మెల్యే నోముల భగత్ ఉదయమే వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా సీసీరోడ్లు అన్ని వీధుల్లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సమ్మేళనంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ జెడ్పీటీసీ జలగం సుదర్శన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, వజ్జ ధనుంజయ, పోలేని ముత్యాలు, శ్రీవాణి, చంద్రమౌళి, నాగరాజు, రామచంద్రం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గజ్జెల చెన్నారెడ్డి, రామగిరి చంద్రశేఖర్‌రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన టోల్‌ట్యాక్స్‌ను ఉపసంహరించుకోవాలి



కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న డబ్బికార్ మల్లేష్ తదితరులు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్‌ట్యాక్స్‌ను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టోల్‌ట్యాక్స్‌లు పెంచడంతో ఇప్పటికే సామాన్యుడికి అందుబాటులో లేని నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని, సామాన్యులపై భారం మోపడం దారుణమన్నారు. మోదీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, నాయకులు తిరుపతి రామ్మూర్తి, బావండ్ల పాండు, మంగారెడ్డి, రాంచంద్రు, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

కార్మికులకు నిత్యావసరాల పంపిణీ..

కార్మికులు ఐక్యంగా ఉండి ఆపదలో ఒకరికొకరు సహకరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గాయపడిన కార్మికులకు బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను అందజేసిన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బీఎం.నాయుడు, మంద రాజు, గోవర్ధన్‌రెడ్డి, సైదులునాయక్, నాగులుమీరా, సురేందర్, గౌస్, క్రాంతి, నాగేంద్రసింగ్, రాంబాబు తదితరులున్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌ఐ క్రాంతికుమార్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

హాలియా : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని హాలియా ఎస్‌ఐ క్రాంతికుమార్, ఎస్‌ఎఫ్‌ఐ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక ఉద్యోగుల విశ్రాంతి భవనంలో పదోతరగతి విద్యార్థులు నిర్వహించిన జిల్లాస్థాయి టెలెంట్ టెస్ట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేసి మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపడం అభినందనీయమన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కొండేటి శ్రీను, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొర్ర సైదానాయక్, ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కారంపూడి ధనమ్మ, హాలియా డివిజన్ అధ్యక్షుడు జగదీష్, నాయకులు సాయి, చందు, అశోక్, సిద్ధు, శివ, అఖిల్, లావణ్య, శశి తదితరులు ఉన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



దేవరకొండ : పరీక్ష సామగ్రి అందుకున్న విద్యార్థులతో దాతలు, ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శనివారం ఛాలెంజ్ ఫర్ సక్సెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి, ఎస్ఓ అఫ్రవున్నిసాబేగం, ఉపాధ్యాయులు సుల్తానా, ఈదమ్మ, జ్యోత్స్న, స్వప్న, ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్, యాదగిరి, వెంకటేశ్, నితిన్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని సామాజిక సేవకుడు దేవరకొండ సందీప్ అన్నారు. మండలంలోని రాజవరం, నేతాపురం జెడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఆయన పరీక్ష సామగ్రిని అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సైదానాయక్, ఆనందగిరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

త్రిపురారం : విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని బాబుసాయిపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తూడి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాబుసాయిపేటలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిపురారం : విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

దేవరకొండ : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలని ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మదనాచార్యులు పూర్ణచందర్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని పద్మటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మనం-మనబడి ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. అనంతరం తల్లిదండ్రుల పాద పూజ నిర్వహించి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, వల్లె చంద్రయ్య, ఝాన్సీరాణి, వల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్లయ్య, శివకుమార్, శ్రీను, మణికుమార్, రమేష్, విద్యార్థులు ఉన్నారు.

చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు



హాలియా : కొత్తపల్లిలో మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి



మిర్యాలగూడటౌన్ : మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి



పెద్దఅడిశర్లపల్లి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రజిత

హాలియా : చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం అనుముల మండలంలోని కొత్తపల్లి, హాలియా జెడ్పీ పాఠశాల్లో కిశోర బాలికలు నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవడంతో శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయన్నారు. అనంతరం కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ శాతం గురించి, పోషకాహారం, యోగా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. స్థానిక హైస్కూల్‌లో పీహెచ్‌సీ ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాస్ కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ టెస్టులు చేసి ఐఎఫ్‌ఏ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు గుండా కృష్ణమూర్తి, ఝాన్సీ, ఉపాధ్యాయులు వెంకట్రామ్‌రెడ్డి, మాధవి, సూర్యకాంతం, వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎం పార్వతి, ఆశ రాజకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.రేవతి అన్నారు. శనివారం పట్టణంలోని 1, 35వ వార్డుల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనేషన్ ఆఫీసర్ జమీర్, ప్రకాశ్‌నగర్ పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మీప్రసన్న, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు. అదేవిధంగా 35వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది 49మందికి రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సైదమ్మ, భారతి, తదితరులున్నారు.

కాలువపల్లిలో..

మండలంలోని కాలువపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ టి.సైదులు, హెచ్‌ఎం లక్ష్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు సైదమ్మ, హైమది బేగం, ఉపాధ్యాయులు, గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.

ప్రకాశ్‌నగర్‌లో..

పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలాకుమారి, ఏఎన్‌ఎం ప్రమీల, టీచర్లు, ఆశవర్కర్లు తదితరులున్నారు.

ముత్తిరెడ్డికుంటలో..

పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాధవి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అంజలిదేవి, రోహినా, బి.నాగమణి, హైమావతి, గర్భిణులు, బాలింతలు, తదితరులున్నారు.

పెద్దవూర : చిరుధాన్యాలు తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ సువర్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస్, ఎ.శైలజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కమలాబాయి, ఏపీఎం విజయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఎన్నో ప్రయోజనాలు

నిడమనూరు : చిరుధాన్యాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్‌కే సైదాబేగం అన్నారు. మండలంలోని మోడల్‌స్కూల్‌లో శనివారం విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత, అధ్యాపకులు అన్నపూర్ణ, పుష్పలత, విశ్వాస, అంగన్‌వాడీ టీచర్లు సుగుణమ్మ, రాజేశ్వరి, పద్మజ, ఝాన్సీ, పద్మావతి ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త మర్రెడ్డి, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, గర్భిణులు తదితరులున్నారు.

పెద్దఅడిశర్లపల్లి : చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత అన్నారు. శనివారం మండలంలోని దుగ్యాల మోడల్ పాఠశాలలో పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి యుగేంధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, తారకమ్మ, సీహెచ్‌ఓ హరిలాల్, విద్యార్థులు తదితరులున్నారు.

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పెద్దవూరలోని పరీక్ష కేంద్రంలో హాల్‌టికెట్ల నంబర్లు వేస్తున్న అధికారులు

పెద్దవూర : ఈనెల 3నుంచి నిర్వహించనున్న పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ లావూరి బాలునాయక్ శనివారం తెలిపారు. మండలంలో మొత్తం 400మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పెద్దవూర ఎంఈఓ బాలునాయక్ శనివారం తెలిపారు. సెయింట్ జోసెఫ్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 190మంది విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాలలో 155మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వెల్లడించారు.

నిడమనూరు : ఈనెల 3నుంచి జరిగే పదోతరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఎంఈఓ బాలునాయక్ శనివారం తెలిపారు. మండలంలో 470మంది విద్యార్థులకు మూడు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం ఆయా పరీక్ష కేంద్రాల్లో హాల్‌టికెట్ నంబర్లను వేశామన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలో ఈనెల 3నుంచి నిర్వహించనున్న పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ మాత్రునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల, నాగార్జున గ్రామర్ హైస్కూల్, ఎస్సీ గురుకుల పాఠశాల, మెటిల్డా హైస్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

త్రిపురారం : ఈనెల 3నుంచి జరగనున్న పదోతరగతి పరీక్షకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల ఎంఈఓ బాలాజీ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో పరీక్షల నిర్వహణకు 2 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 380మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

హాలియా : పదోతరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి బాలునాయక్ తెలిపారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన పరీక్ష సెంటర్లలో ఏర్పాట్లను తహసీల్దార్ మంగతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. పదోతరగతి పరీక్షలకు పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, అనుముల మండల వ్యాప్తంగా 760 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

చింతపల్లి : పదోతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషాద్దీన్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బొమ్మగాని వెంకన్నగౌడ్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.22వేల చెక్కును బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి శనివారం అందజేశారు. ఆయన వెంట పందుల సైదులు, బొమ్మగాని సైదులు, జానకి రాములు, రాములు, లింగయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన తలకొప్పుల శ్రీనుకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షలను మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం లబ్ధిదారుడికి అందజేశారు.

3న మండల సర్వసభ్య సమావేశం

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన ఈనెల 3న (సోమవారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అలివేలు మంగమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆస్తిపన్ను బకాయిలు వసూలు చేయాలి



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటయ్య

దేవరకొండ : మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్నులను వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయా వార్డు అధికారులు, ఆర్వోలు, బిల్ కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేసినట్లు, అయినప్పటికీ బకాయిలు చెల్లించని యజమానులపై ఆర్‌ఆర్ యాక్టు కింద చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.98లక్షల83వేలు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

'గురుకులం'లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దవూర : మండల కేంద్రంలోని మినీ గురుకులం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులుగా వ్యవహరించి ఒక్క రోజు పాత్రను నిర్వర్తించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భారతీరెడ్డి, ఉపాధ్యాయులు జ్యోతి, విమల, రంగశ్రీ, బుజ్జి, శైలజ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

అడవిదేవులపల్లి : విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిన మైసయ్య రెండు గేదెలను శనివారం ఉదయం మేత కోసం సమీప పొలాల్లోకి తీసుకెళ్లాడు. గేదెలు మేత మేసుకుంటూ పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెల విలువ సుమారు రూ.80వేల ఉంటుందని బాధితుడు తెలిపాడు. తనకు విద్యుత్ అధికారులు నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు.

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

చింతపల్లి : మండల పరిధిలోని దేన్యతండాలో శనివారం వత్య దేవేందర్‌నాయక్ సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను దేవేందర్ అన్న యువసేన ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు చింతకుంట్ల రాజేశ్, కృష్ణగౌడ్, సోమలింగ, భాస్కర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.